క్లుప్తంగా

సర్వే పక్కాగా చేపట్టాలి



బాల్కొండ: మండల కేంద్రంలో ప్రభుత్వ భూమి గుర్తింపు కోసం చేపడుతున్న సర్వేను పక్కాగా చేపట్టాలని ఆర్మూర్ ఆర్డీవో రాజాగౌడ్ అన్నారు. మండల కేంద్రంలో సర్వే నంబరు 1333లో ఉన్న ప్రభుత్వ భూమి సర్వేను పరిశీలించారు. ఈ సందర్భంగా సర్వే బృందానికి పలు సూచనలు చేశారు. సర్వేను పక్కాగా చేపట్టి ప్రభుత్వ భూమికి హద్దులు ఏర్పాటు చేయాలన్నారు. చుట్టు పక్కల ఉన్న రైతుల నుంచి, ఇళ్ల లబ్ధిదారుల నుంచి వారి డాక్యుమెంట్లు తెప్పించుకోవాలన్నారు. ఆర్డీవో వెంట తహసీల్దార్ శ్రీధర్, డీటీ వినోద్, డీఐ వెంకటేశ్వర్లు, సిబ్బంది ఉన్నారు.

బాధిత కుటుంబాలకు పరామర్శ

బాల్కొండ: మెండోరా, బాల్కొండ మండలాల్లో ఇటీవల మరణించిన బాధిత కుటుంబాలను కాంగ్రెస్‌పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి ముత్యాల సునీల్‌రెడ్డి శనివారం పరామర్శించారు. మృతికి గల కారణాలను తెలుసుకొని కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఆయన వెంట మాజీ ఎంపీపీ జక్క రాజేశ్వర్, పార్టీ నాయకులు ఉన్నారు.

బీజేపీలో చేరిన బీఆర్‌ఎస్ నాయకులు

వర్ని(చందూర్): బీఆర్‌ఎస్ మండల ప్రజాప్రతినిధులు, నాయకులు ఎంపీ బీబీ పాటిల్ సమక్షంలో బీజేపీలో శనివారం చేరారు. వీరికి ఎంపీ కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు. బీజేపీలో చేరిన వారిలో వర్ని మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ అరకల సాయారెడ్డి, లక్ష్మాపూర్ మాజీ ఎంపీటీసీ నరెడ్ల నర్సింహులు, మాజీ ఉపసర్పంచ్ ప్రకాశ్, ఘన్‌పూర్ బీఆర్‌ఎస్ అధ్యక్షుడు కృష్ణగౌడ్ ఉన్నారు.

పశువులకు టీకాలు వేయించాలి



వేల్పూర్: రైతులు తమ పశువులకు గాలికుంటు నివారణ టీకాలు వేయించాలని జిల్లా పశుసంవర్ధకశాఖ సంచాలకులు జగన్నాథచారి అన్నారు. మండలంలోని లక్కోరలో పశువులకు ఉచిత గాలికుంటు నివారణ టీకాల కార్యక్రమాన్ని శనివారం ప్రారంభించారు. ప్రభుత్వం పశువులకు గాలికుంటు వ్యాధి సోకకుండా ఉండేందుకు ముందు జాగ్రత్తగా ఉచిత టీకాలను అందజేస్తోందన్నారు. కార్యక్రమంలో మండల పశువైద్యాధికారి సంతోష్‌రెడ్డి, వెటర్నరీ సిబ్బంది మౌలానా, దయానంద్, పుష్ప, భూదేవి, వాజిద్, రైతులు పాల్గొన్నారు.

నికాల్‌పూర్ లిఫ్ట్ నూతన కమిటీ ఎన్నిక



డొంకేశ్వర్: మండలంలోని నికాల్‌పూర్ ఎత్తిపోతలకు నూతన కమిటీ ఎన్నికైంది. లిఫ్ట్ చైర్మన్‌గా జిలకరి చిన్నయ్య, వైస్ చైర్మన్‌గా గంద్రపల్లి సాయన్న, కార్యదర్శిగా ముత్తెన్న ఎన్నికయ్యారు. డైరెక్టర్లుగా బానోతు సుమన్, బకోళ్ల చిన్నక్క, తెనుగు చిన్న గంగారాం, సుంకరి పెద్ద చిన్నయ్య, పస్క గంగారాం, బద్దం చిన్నక్క, నాగరాజు, నడ్పి దేవన్న ఉన్నారు.

నూతన మున్సిపల్ చైర్‌పర్సన్‌కు సన్మానం



ఆర్మూర్‌టౌన్: పట్టణంలో నూతనంగా ఎన్నికైన మున్సిపల్ చైర్‌పర్సన్ వన్నెల్ దేవి లావణ్యశ్రీనివాస్‌ను లయన్స్ క్లబ్ ఆఫ్ ఆర్మూర్ గ్రీన్ సభ్యులు శనివారం ఘనంగా సన్మానించారు. ఆర్మూర్ అభివృద్ధికి కృషి చేయాలని లయన్ గ్రీన్ అధ్యక్షుడు గుజరాతి ప్రకాశ్ కోరారు. కార్యక్రమంలో లయన్స్ గ్రీన్ వ్యవస్థాపక అధ్యక్షుడు నివేదన్ గుజరాతి, కార్యదర్శి అల్జాపూర్ రాజేశ్, చేపూర్ గణేశ్, శ్రీనివాస్, నసీరుద్దీన్, వేణు, సంతోష్, సాయివర్మ, కోడె స్వామి తదితరులు పాల్గొన్నారు.

నేడు రుద్రూర్‌లో మట్టి స్నానం

రుద్రూర్: మండల కేంద్రంలోని పల్లె ప్రకృతి వనంలో పతంజలి యోగా కేంద్రంలో ఆధ్వర్యంలో మట్టి స్నానం కార్యక్రమాన్ని ఆదివారం నిర్వహించనున్నట్లు యోగా సమితి ప్రతినిధి మహజన్ విశ్వనాథ్ శనివారం తెలిపారు. మట్టి స్నానం కార్యక్రమంలో పాల్గొనే ఆసక్తి ఉన్న 99494 89697 నంబర్‌ను సంప్రదించాలని కోరారు.

రూ. 2.31 కోట్లు వసూలయ్యేనా?

- మిగిలింది ఎనిమిది రోజులే..
- 61.37 శాతం ఆస్తి పన్ను వసూలు..
- ఐదు ప్రత్యేక బృందాల ఏర్పాటు



బోధన్‌లో ఇంటి పన్ను వసూలు చేస్తున్న అధికారులు

బోధన్‌టౌన్: ఆర్థిక సంవత్సరం ముగిసేందుకు ఇంకా 8 ఎనిమిది రోజులే గడువు ఉన్నందున ఆస్తి పన్ను వసూలు చేసేందుకు మున్సిపల్ అధికారులు విశ్వప్రయత్నాలు చేస్తున్నారు. ఇప్పటి వరకు ఆస్తి పన్ను రూ. 3.80 లక్షలు వసూలు కాగా ఇంకా మిగిలిన 8 రోజుల్లో రూ. 2.31 కోట్లు వసూలు కావాల్సి ఉంది. దీంతో పన్ను వసూలుపై సందేహం వ్యక్తమవుతోంది.

బోధన్ బల్దియా పరిధిలో 38 వార్డులు ఉన్నాయి. ఈ వార్డుల్లో 17,500 ఇండ్లు, వెయ్యికి పైగా వ్యాపార సముదాయాలు ఉన్నాయి. లక్షకు పైగా జనాభా ఉంది. రోజు రోజుకు పట్టణ విస్తీర్ణం రోజురోజుకు పెరుగుతుండడంతో నూతన ఇళ్ల నిర్మాణాలు పెరుగుతూ వస్తున్నాయి. దీంతో బల్దియాకు ప్రతీ ఏడాది రావాల్సిన ఆస్తి పన్ను పెరుగుతోంది. 2023-24 ఆర్థిక సంవత్సరం బల్దియా ఆస్తి పన్ను రూ. 6కోట్ల15లక్షల60 వేల డిమాండ్ ఉంది. వంద శాతం పన్ను వసూలు చేసేందుకు మున్సిపల్ అధికారులు గత ఆరు నెలల నుంచి శ్రీకారం చుట్టారు. రెండు నెలల నుంచి పన్ను వసూలుకు అధికారులు 5 టీంలు ఏర్పాటు చేసి, టీంలో బిల్ కలెక్టర్‌తో పాటు ఇద్దరి సిబ్బందిని కేటాయించారు. పట్టణంలోని ఏరియాను బట్టి ఒక్కో టీంకు రూ. లక్ష నుంచి రూ. 2లక్షల వరకు టార్గెట్ విధించి వసూలుకు పాల్పడుతున్నారు. ప్రతీ రోజు ప్రచార మాధ్యమంతో పాటు, ప్రత్యేకించి పన్ను చెల్లింపుదారులకు ఫోన్ చేసి పన్ను సకాలంలో చెల్లించాలని కోరుతున్నారు.

90 శాతం వడ్డీ రాయితీ కల్పించినా..

ఆస్తి పన్ను పూర్తి స్థాయిలో వసూలయ్యేందుకు ప్రభుత్వం 90 శాతం వడ్డీ రాయితీని కల్పించింది. అయినా ఇప్పటి వరకు 61.37 శాతం పన్ను వసూలైంది. ఇంకా 38.67 శాతం పన్ను వసూలు కావాల్సి ఉంది.

పన్ను వసూలులో నిమగ్నం

ఆస్తి పన్ను వసూలు లక్ష్యాన్ని చేరుకునేందుకు అధికారులు, సిబ్బందితో కలిసి కృషి చేస్తున్నాం. కార్యాయంలోని అధికారులతో పాటు బిల్ కలెక్టర్‌లు, సిబ్బంది ప్రతీరోజు పన్ను వసూళ్లలో నిమగ్నం అవుతున్నారు.

– వెంకట నారాయణ, మున్సిపల్ కమిషనర్

పాఠశాలల్లో హోలీ వేడుకలు



స్మైల్స్ పాఠశాలలో హోలీ ఆడుతున్న చిన్నారులు



కాకతీయ మహిళా ఇంజినీరింగ్ కళాశాలలో..

పెర్కిట్/ బాల్కొండ/ వేల్పూర్/ డొంకేశ్వర్: జిల్లాలోని అన్ని పాఠశాలల్లో హోలీ వేడుకలను విద్యార్థులు ఘనంగా నిర్వహించారు. ఆర్మూర్ పట్టణంతో పాటు మున్సిపల్ పరిధిలోని మామిడిపల్లి పాఠశాలల్లో శనివారం హోలీ వేడుకలు చేపట్టారు. పట్టణంలోని స్మైల్స్ పాఠశాల, మాధవి విద్యాలయం, నలంద హైస్కూల్, కాంతి హైస్కూల్‌లో చిన్నారులు రంగులు చల్లుకున్నారు. బాల్కొండ మండల కేంద్రంలోని కృష్ణవేణి పాఠశాలలో, వేల్పూర్ మండలం మోతె విజ్ఞాన్ స్కూలులో చిన్నారులు హోలీ వేడుకలు నిర్వహించారు. మాక్లూర్ మండలంలోని మాణిక్‌బండార్‌లో ఉన్న కాకతీయ మహిళా ఇంజినీరింగ్ కళాశాలలో, డొంకేశ్వర్ మండలంలోని నికాల్‌పూర్ ప్రభుత్వ పాఠశాలలో, ఆర్మూర్ పట్టణంలోని లోటస్ స్మార్ట్ స్కూల్, జెంటిల్ కిడ్స్ పాఠశాలలో హోలీ సంబురాలను ఘనంగా చేపట్టారు.



నికాల్‌పూర్ ప్రభుత్వ పాఠశాలలో..



ఆర్మూర్ పట్టణం లోటస్ పాఠశాలలో..



వేల్పూర్ మండలం మోతె విజ్ఞాన్ స్కూలులో..

పోషకాహారంతోనే తల్లీబిడ్డలకు ఆరోగ్యం



నూత్‌పల్లిలో సీమంతం నిర్వహిస్తున్న సిబ్బంది

డొంకేశ్వర్/ రుద్రూర్/ బోధన్‌టౌన్: గర్భిణులు పోషకాలు పుష్కలంగా లభించే ఆహారం తీసుకుంటే తల్లీ బిడ్డలు ఆరోగ్యంగా ఉంటారని ఏసీడీపీవో జ్యోతి తెలిపారు. డొంకేశ్వర్ మండలం నూత్‌పల్లిలోని అంగన్‌వాడీ కేంద్రాల్లో సెక్టార్ స్థాయి పోషణ పక్షవారోత్సవాలను శనివారం నిర్వహించారు. కార్యక్రమానికి ఏసీడీపీవో హాజరై సామూహిత సీమంతాలు, చిన్నారులకు అన్నప్రాసన చేశారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్ అన్నపూర్ణ, అన్ని గ్రామాల అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు. కోటగిరి మండల కేంద్రంలో పోషణ్ అభియాన్ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి బోధన్ సీడీపీవో జానకి హాజరై మాట్లాడారు. గర్భిణులు పోషకాహారం తీసుకుంటేనే సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటారని అన్నారు. చిన్నారులకు అన్నప్రాసన, గర్భిణులకు సీమంతాలు చేశారు. మండల ఆరోగ్యశాఖ విస్తరణ అధికారి గోవర్ధన్, ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు మణి, సుమలత, సిబ్బంది పాల్గొన్నారు. బోధన్ పట్టణం శక్కర్‌నగర్‌లోని అంగన్‌వాడీ కేంద్రంలో పోషణ్ పక్వాడ కార్యక్రమం నిర్వహించారు. ఐసీడీఎస్ సూపర్‌వైజర్ ఆసియా బేగం, అంగన్‌వాడీ టీచర్లు, ఆశాకార్యకర్తలు, బాలింతలు, గర్భిణులు పాల్గొన్నారు.

పైపుల తొలగింపు

సాక్షి ఎఫెక్ట్..



కాలువ నుంచి నీటి సరఫరా కోసం కొట్టిన గండి

బాల్కొండ: ముప్కాల్ మండలం నాగంపేట్ శివారులోని మైనర్ కాలువ తూంలో రాళ్లు ఇరుక్కోవడంతో కాలువకు గండి కొట్టి ఇరుక్కున్న పైపులను అధికారులు శనివారం తొలగింపు చర్యలు చేపట్టారు. పంటలకు కాలువ ద్వారా నీటి సరఫరా కాకపోవడంతో సాక్షి దినపత్రికలో శుక్రవారం ప్రచురితమైన 'సాగు నీటి తిప్పలు' అనే కథనానికి మైనర్ ఇరిగేషన్ అధికారులు స్పందించారు. తూం వద్ద కాలువకు గండి కొట్టి రాళ్లు ఇరుక్కున్న పైపులను తొలిగించారు. దీంతో మైనర్ కాలువ ద్వారా నీటి ప్రవహం జరుగుతుండడంతో రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. పంటలు చేతికందిన తర్వాత తూంను పూర్తిగా మరమ్మతులు చేపట్టి షటర్ బిగిస్తామని సంబంధిత అధికారులు తెలిపారు.

మొక్కల పెంపకంపై నిర్లక్ష్యం తగదు



మొక్కలను పరిశీలిస్తున్న డీపీవో

వర్ని(మోస్రా): నర్సరీలలో మొక్కల పెంపకంలో నిర్లక్ష్యం వహిస్తే సంబంధిత అధికారులపై శాఖాపరమైన చర్యలు తప్పవని జిల్లా పంచాయతి అధికారి తరుణ్ కుమార్ హెచ్చరించారు. మోస్రా మండల కేంద్రంలోని నర్సరీని, పల్లె ప్రగతి వాహనాన్ని, జీపీ రికార్డులను శనివారం పరిశీలించారు. మోస్రా నర్సరీలో తక్కువ మొక్కలు ఉన్నాయని అన్ని గ్రామాలకు సరిపడా మొక్కల పెంపకాన్ని చేపట్టాలని సూచించారు. గ్రామాల్లో పన్ను వసూలును వేగవంతం చేయాలన్నారు. ఆయన వెంట బోధన్ డీఎల్పీవో సాయిబాబా, మోస్రా డిప్యూటీ తహసీల్దార్ సాయిలు, ఎంపీడీవో ప్రవీణ్, ఎంపీవో రఫీ, పంచాయతీ కార్యదర్శులు ప్రేమ్ కుమార్, భూమేశ్, ముతీబ్, మహేశ్వరి, కృష్ణ ఉన్నారు.

సంక్షేమ పథకాలకు ఆకర్షితులై కాంగ్రెస్‌లో చేరిక



రుద్రూర్‌లో పార్టీలో చేరిన వారికి కండువా వేస్తున్న రవీందర్‌రెడ్డి



రాకేశ్‌చంద్రకు కండువా వేస్తున్న సునీల్‌కుమార్

భీమ్‌గల్ / వేల్పూర్: కాంగ్రెస్ చేపడుతున్న సంక్షేమ పథకాలకు పలు రాజకీయ పార్టీల, ప్రజా సంఘాల నాయకులు కాంగ్రెస్‌లో చేరుతున్నారని కాంగ్రెస్ పార్టీ బాల్కొండ నియోజకవర్గ ఇన్‌చార్జి ముత్యాల సునీల్‌రెడ్డి అన్నారు. భీమ్‌గల్ మండలంలోని దేవన్‌పల్లికి చెందిన పలువురు బీఆర్‌ఎస్ నాయకులు కాంగ్రెస్‌లో శనివారం చేరారు. వీరికి సునీల్‌రెడ్డి కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు. చేరిన వారిలో బొడ్డు చిన్న గోపన్న, పరమేశ్వర్, భాగ్యవతి, రిగ్గు గంగాధర్, రమేశ్‌తో పాటు పలువురు ఉన్నారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు బొదిరె స్వామి, కుంట రమేశ్, పల్లె శేఖర్ పాల్గొన్నారు. వేల్పూర్ జెడ్పీటీసీ సభ్యురాలు అల్లకొండ భారతి, ఆమె భర్త రాకేశ్‌చంద్ర బీఆర్‌ఎస్ నుంచి కాంగ్రెస్‌లో చేరారు. వీరికి సునీల్‌రెడ్డి కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో పార్టీ మండల నాయకులు కొట్టాల చిన్నారెడ్డి, రంగు అనిల్‌గౌడ్, దొరబాబు తదితరులు పాల్గొన్నారు.

రుద్రూర్: మండల కేంద్రలో కోటగిరి మాజీ సర్పంచ్ హంగర్గా స్వరూపాగంగాధర్, 50 మంది మహిళా ప్రతినిధులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. వీరికి పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి ఏనుగు రవీందర్‌రెడ్డి కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు. నాయకులు మనోహర్, గంగారాం, సునీల్ కుమార్ చౌదరి, శివరాజు దేశాయ్, శ్రీనివాస్‌రావు పాల్గొన్నారు.

అక్రమ నిర్మాణం పరిశీలన



భవనాన్ని పరిశీలిస్తున్న మున్సిపల్ కమిషనర్

ఆర్మూర్‌టౌన్: మున్సిపల్ పరిధిలోని పెర్కిట్‌లో ఎమ్మార్ గార్డెన్ సమీపంలో అక్రమంగా నిర్మిస్తున్న భవనాన్ని మున్సిపల్ కమిషనర్ రాజు శనివారం పరిశీలించారు. చందూరి పద్మావతి మూడు అంతస్తుల భవన నిర్మాణానికి మున్సిపల్ అనుమతి పొందారని, నాలుగవ అంతస్తు, పెంటహౌస్‌కు ఎలాంటి అనుమతి లేదన్నారు. మున్సిపల్‌లో తీసుకున్న అనుమతి ప్రకారం కాకుండా దానికి విరుద్ధంగా నిర్మాణం చేపడుతున్నట్లు ఫిర్యాదులు రావడంతో పరిశీలించినట్లు తెలిపారు. రోడ్డు వైపు ఎలివేషన్ ముందుకు వచ్చిందని, రోడ్డుకు ఇరువైపులా రెండు మీటర్లు ముందుకు వచ్చి నిర్మాణం చేపట్టారని అన్నారు. దీంతో మున్సిపల్ ద్వారా నోటీసులు జారీ చేయాలని టౌన్ ప్లానింగ్ సిబ్బందిని ఆదేశించారు.

విప్లవ వీరుడు భగత్‌సింగ్



గోవూరులో నివాళులర్పిస్తున్న నాయకులు



బోధన్‌లో నివాళులర్పిస్తున్న నాయకులు

బోధన్/ నందిపేట్/ మోస్రా/ మాక్లూర్/ పెర్కిట్/ నవీపేట/ కమ్మర్‌పల్లి/ ఆర్మూర్‌టౌన్: జిల్లాలోని అని గ్రామాల్లో విప్లవ వీరుడు భగత్‌సింగ్ వర్ధంతిని పలు ప్రజా, కార్మిక, విప్లవ సంఘాల నాయకులు శనివారం నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. బోధన్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో సీపీఐ(ఎంఎల్) మాస్ లైన్ ఆధ్వర్యంలో భగత్‌సింగ్ 93వ వర్ధంతి నిర్వహించారు. పార్టీ డివిజన్ సహాయ కార్యదర్శి మల్లేశ్, నాయకులు పాల్గొన్నారు. ఉషోదయ డిగ్రీ కళాశాలలో నిర్వహించిన భగత్‌సింగ్ వర్ధంతి కార్యక్రమంలో పీడీఎస్‌యూ జిల్లా ప్రధాన కార్యదర్శి గౌతమ్ కుమార్, నాయకులు పాల్గొన్నారు. శక్కర్‌నగర్‌లోని ఎస్సీ బాలుర హాస్టల్‌లో నిర్వహించిన కార్యక్రమంలో ఎస్‌ఎఫ్‌ఐ డివిజన్ కార్యదర్శి సాయి కుమార్, నాయకులు పాల్గొన్నారు. నందిపేటలో నిర్వహించిన కార్యక్రమంలో సీపీఐ(ఎంఎల్) నాయకులు కె గంగాధర్, దేవయ్య, రాజలింగం, వంజరి గంగాధర్, రాములు, గణేశ్ తదితరులు పాల్గొన్నారు. మోస్రా మండలంలోని గోవూరులో నిర్వహించిన కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు ప్రసాద్, జిల్లా ప్రధాన కార్యదర్శి పెద్ది వెంకట రాములు, సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు వేశాల గంగాధర్, నాయకులు నన్నే సాబ్, లక్ష్మి, గోవర్ధన్, శంకర్, సత్యనారాయణ పాల్గొన్నారు. మాక్లూర్ మండలం మాణిక్ బండార్‌లో నిర్వహించిన కార్యక్రమంలో అఖిల భారత రైతుకూలీ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి దుద్దు గంగాధర్, పీవైఎల్ జిల్లా సహాయ కార్యదర్శి నవీన్, దుర్గాప్రసాద్, రామ్మోహన్‌రావు, లక్ష్మణ్ పాల్గొన్నారు. ఆలూర్ మండలం మచ్చర్లలో నిర్వహించిన కార్యక్రమంలో సీపీఐఎంఎల్ ప్రజాపంథా నాయకులు రాజన్న, జగదీశ్, సంజీవ్, రాజు, ఎర్రన్న, లింగన్న, రవి తదితరులు పాల్గొన్నారు. నవీపేటలో నిర్వహించిన భగత్‌సింగ్ కార్యక్రమంలో జనవికాస్ సేవా సంస్థ జిల్లా అధ్యక్షుడు తెడ్డు పోశెట్టి, మాజీ ఎంపీపీ సూరిబాబు, రాజేశ్వర్, జనార్ధన్, పోతన్న, హరినాంసింగ్ తదితరులు పాల్గొన్నారు. కమ్మర్‌పల్లిలో నిర్వహించిన కార్యక్రమంలో సీపీఐఎంఎల్ మాస్‌లైన్ ప్రజాపంథా నాయకులు సారా సురేశ్, అశోక్, సత్తెక్క, బాలయ్య, గంగాధర్, ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

ఆర్మూర్‌లో నిర్వహించిన కార్యక్రమంలో రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా జిల్లా అధ్యక్షుడు దొన్కంటి లింగం, దయానంద్ సాన్ కాంబ్లే, విజయ్ సలుంకే, బిలేందర్ సింగ్, అజయ్ మదలే, గౌతం కిల్లరే, గంగా ప్రసాద్, నాయకులు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీని కలిసిన జెడ్పీ మాజీ చైర్మన్



ఆర్మూర్‌టౌన్: జడ్పీ మాజీ చైర్మన్ గంట సదానందం హైదరాబాద్‌లోని గాంధీ భవన్‌లో ఎమ్మెల్సీ, టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ మహేశ్‌కుమార్‌గౌడ్‌ను శనివారం మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. గతంలో ఎన్‌ఎస్‌యూఐలో కలిసి చేసిన సందర్భాలను గుర్తుచేసుకున్నామని సదానందం పేర్కొన్నారు.

పంటనష్టంపై రైతులు సమాచారం ఇవ్వాలి



ఎడపల్లి: రైతులు తమ పంట నష్టంపై వ్యవసాయ శాఖ అధికారులకు తగు సమాచారం ఇవ్వాలని కాంగ్రెస్ పార్టీ ఎడపల్లి గ్రామ అధ్యక్షుడు పంజా కామప్ప పటేల్ అన్నారు. గ్రామంలోని పార్టీ కార్యాలయంలో శనివారం విలేకరులతో మాట్లాడుతూ.. వ్యవసాయ శాఖలో సిబ్బంది కొరత ఉన్నందున రైతులు వ్యవసాయ శాఖ కార్యాలయంలో తమ పంట వివరాలను అందజేయాలని సూచించారు. సమావేశంలో నాయకులు రాజ్ కుమార్, ప్రసాద్, నవీన్, గోపి, హనుమాండ్లు తదితరులు ఉన్నారు.

నమో డ్రోన్ దీదీతో ఆర్థిక చేయూత



డ్రోన్లను పంపిణీ చేస్తున్న మనోజ్ కుమార్

బోధన్: గ్రామీణ ప్రాంత మహిళలకు ఆర్థిక చేయూత అందించే సంకల్పంతో ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ నమో డ్రోన్ దీదీ పథకం అమలుకు శ్రీకారం చుట్టారని కోరమండల్ కంపెనీ సీనియర్ జోనల్ మేనేజర్ మనోజ్ కుమార్ అన్నారు. తొలి విడత ఈ పథకం కింద శిక్షణ పూర్తి చేసుకున్న 8 మంది పొదుపు మహిళా సంఘాల మహిళలకు ఉచితంగా డ్రోన్‌లను పంపిణీ చేశారు. శనివారం బోధన్ పట్టణంలోని ఓ ఫంక్షన్ హాల్‌లో పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా మనోజ్ కుమార్ మాట్లాడుతూ.. మహిళా సాధికారత సాధించడంతో పాటు వ్యవసాయ రంగంలో వస్తున్న విప్లవాత్మక సాంకేతిక మార్పులను రైతుల దరి చేర్చేందుకు మోదీ ప్రభుత్వం పథకాన్ని అమలు చేస్తుందని పేర్కొన్నారు. దేశవ్యాప్తంగా ఈ పథకం అమలు బాధ్యతను ఎరువుల కంపెనీలకు అప్పగించగా బోధన్ ప్రాంతంలో తమ కంపెనీకి ఇచ్చారని తెలిపారు. రైతులు, ఆయా వ్యవసాయ శాఖ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

ఇంగ్లిష్‌పై పట్టు సాధించాలి

నందిపేట్: ఇంగ్లిష్‌పై పట్టుసాధిస్తేనే ఏ రంగంలోనైనా విజయం సాధించేందుకు అవకాశాలు ఉన్నాయని శ్రీ సూర్యోదయ హై స్కూల్ కరెస్పాండెంట్ నాగరావు పేర్కొన్నారు. మండల కేంద్రంలోని పాఠశాల ఆవరణలో శనివారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో విద్యార్థులు ఇంగ్లిష్ భాషపై తమకున్న నైపుణ్యాన్ని ప్రదర్శించారు. కార్యక్రమంలో హెచ్‌ఎం సురేశ్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు

విద్యార్థులకు అవగాహన

కమ్మర్‌పల్లి: అమీర్‌నగర్‌లో ఉన్న మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల విద్యార్థులకు శనివారం డోంట్ ఈట్ చాకోలెట్స్‌పై అవగాహన కల్పించారు. అపరిచితులు ఏది ఇచ్చినా స్వీకరించవద్దని సూచించారు. హెచ్‌ఎం శ్రీనివాస్, ఉపాధ్యాయులు విలాస్, అశోక్, గంగాకిషన్, మానస పాల్గొన్నారు.


వాహనాల తనిఖీ చేపట్టాలి

రుద్రూర్: రాష్ట్ర సరిహద్దులో ఏర్పాటు చేసిన అంతర్ రాష్ట్ర చెక్‌పోస్టులో వాహనాల తనిఖీని పకడ్బందీగా చేపట్టాలని బాన్సువాడ అసెంబ్లీ రిటర్నింగ్ ఆఫీసర్ రమేశ్ రాథోడ్ సూచించారు. పొతంగల్ మండల కేంద్రానికి సరిహద్దులో ఏర్పాటు చేసిన అంతర్ రాష్ట్ర చెక్ పోస్టును, మహారాష్ట్ర చెక్ పోస్ట్ ను శనివారం తనిఖీ చేశారు. ఆయన వెంట సిబ్బంది ఉన్నారు.



చెక్‌పోస్టును పరిశీలిస్తున్న రమేశ్ రాథోడ్

సినిమాలు తెలుగు/హిందీ/ఇంగ్లిష్



పీవీఆర్ మల్టీప్లెక్స్(ఆర్మూర్)

స్క్రీన్-1 –	ఓం భీం బుష్ (తెలుగు) - 4.05 టిల్‌మెన్ (తెలుగు) - 7.15 గామి (తెలుగు) - 10.00
స్క్రీన్-2 –	ప్రేమలు (తెలుగు) - 12.00, 3.15, 6.30, 9.45
స్క్రీన్-3 –	ఓం భీం బుష్ (తెలుగు) - 11.00, 2.10, 6.05, 9.15
స్క్రీన్-4 –	రజాకార్ (తెలుగు) - 12.15, 3.30, 6.45, 10.00

బీఆర్‌ఎస్వీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాజీనామా



కమ్మర్‌పల్లి: కమ్మర్‌పల్లి మండల కేంద్రానికి చెందిన చింత శ్రీకుమార్ బీఆర్‌ఎస్వీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పదవికి, పార్టీకి రాజీనామా చేశారు. శనివారం ఆయన ఈమేరకు ప్రకటన విడుదల చేశారు. పార్టీ ఇచ్చిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తించినా పార్టీలో తీవ్ర అవమానం, అన్యాయం జరిగినట్లు తెలిపారు. నిజామాబాద్ ప్రాంత ప్రజలు, రైతుల చిరకాల వాంఛ పసుపు బోర్డు ఏర్పాటు కలను నెరవేర్చిన పార్టీ నాయకత్వంలో పని చేయాలని నిశ్చయించుకొన్నట్లు పేర్కొన్నారు. రాజీనామా పత్రాన్ని పార్టీ జాతీయ అధ్యక్షుడు కేసీఆర్, కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్‌కు ఈ మెయిల్ చేసినట్లు తెలిపారు.

జల్లాపల్లి ఆబాది కాంగ్రెస్ కమిటీ ఎన్నిక

రుద్రూర్: పొతంగల్ మండలం జల్లాపల్లి ఆబాది కాంగ్రెస్ కమిటీని మండల అధ్యక్షుడు పుప్పాల శంకర్, ఎంపీటీసీల ఫోరం రాష్ట్ర మాజీ కన్వీనర్ యలమంచిలి శ్రీనివాస్‌రావు శనివారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా ధన్‌రాజ్, ఉపాధ్యక్షుడిగా మతిన్, కార్యదర్శిగా యూసుఫ్ బేగ్, సంయుక్త కార్యదర్శులుగా ఎండీ హాజీబాయ్, ఎస్. రమేశ్, కోశాధికారిగా బి. బలరాం ఎన్నికయ్యారు.